RNI No - APTEL/2022/81596

janodaya

# జనోదయ

కరీంనగర్ బుధవారం 15.04.2026 సంపుటి : 03 సంచిక : 129 పేజీలు : 08 వెల : రూ.5

Karimnagar wednesday 15.04.2026 Volume: 03 Issue 129 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190




మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

## మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
- మహిళా సాధికారతకు వీ-హబ్ కీలక వేదిక
- డిజిటల్ లిటరసీ, ఏఐ శిక్షణతో కొత్త అవకాశాలు

మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలో వీ-హబ్‌ను ప్రారంభించారు.వీ-హబ్ మహిళా సాధికారతకు శక్తివంతమైన వేదికగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. మహిళలు చిన్న వ్యాపారాల నుంచి సి ఇ ఓ స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో ఈ సంస్థ పనిచేస్తుందన్నారు. ఎసెచ్జీ ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్ అవకాశాలు కల్పించి మహిళలను ఆర్థికంగా బలపరుస్తామని తెలిపారు.టి-ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికీ ఆధునిక విద్య అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.



3లో..

# ఇక 850 లోక్‌సభ సీట్లు

మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించడమే లక్ష్యంగా లోక్‌సభ సీట్లు భారీగా పెంచేందుకు రంగం సిద్ధమైంది. దీనికి సంబంధించిన మూడు కీలక ముసాయిదా బిల్లులను కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సభ్యులకు పంపిణీ చేసింది. ఒకటి.. మహిళా కోటా అమలుకు వీలుగా లోక్‌సభ సీట్లను ప్రస్తుతం ఉన్న 543 నుంచి గరిష్ఠంగా 850కి పెంచే 131వ రాజ్యాంగ సవరణ బిల్లు. పెరిగే స్థానాల్లో 815 సీట్లు రాష్ట్రాల నుంచి, 35 సీట్లు కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ఉండేలా ఈ బిల్లులో ప్రతిపాదించారు.

- రాష్ట్రాల్లో 815.. యూటీల్లో 35కు మించకుండా స్థానాలు
- 2011 జనాభా లెక్కల ఆధారంగానే పునర్విభజన
- చట్టసభల్లో మహిళలకు 33 శాతం కోటా
- లోక్‌సభ స్థానాలను పెంచడం కోసం 3 కీలక బిల్లులు
- ముసాయిదా బిల్లులను సర్క్యులేట్ చేసిన ప్రభుత్వం
- అన్ని రాష్ట్రాలకూ 50 శాతం సీట్ల పెంపు ప్రస్తావన లేదు
- సుప్రీం న్యాయమూర్తి నేతృత్వంలో డీలిమిటేషన్ కమిషన్

6లో..



**మహిళా రిజర్వేషన్‌తో కొత్త యుగం**

## మంత్రిపదవి రాలేదనే పార్టీ మార్పు

- జీవన్‌రెడ్డిని ఏనాడూ తక్కువగా చూడలేదు
- ఆయన భవిష్యత్తుకు హామీ ఇచ్చినా వినలేదు
- నాపై వ్యక్తిగత ద్వేషంతోనే బీఆర్ఎస్‌లో చేరారు
- కేసీఆర్‌తో జత కట్టి కార్యకర్తలను మోసగించారు
- జగిత్యాల ముఖ్య నేతలతో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ , ఏప్రిల్ 14 :** మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని ఏనాడూ తక్కువ చేసి చూడలేదని, ఆయన గౌరవన్ని తగ్గించేలా ఎప్పుడూ వ్యవహరించలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాజకీయ భవిష్యత్తుపై హామీ ఇచ్చినా వినకుండా మొండి పట్టుదలతో కాంగ్రెస్ పార్టీని వీడారన్నారు. తనపై వ్యక్తిగత ద్వేషం, ఈర్ష్యతోనే జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆరోపించారు. గతంలో టీపీసీసీ అధ్యక్ష పదవిని జీవన్‌రెడ్డి కోరుకున్నారని, కానీ పార్టీ నాయకులు, కార్యకర్తల మద్దతుతో ఆ పదవి తనను వరించిందని అన్నారు. బీఆర్ఎస్‌పై అలుపెరగని పోరాటం చేసి.. కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చానని, దీన్ని జీవన్‌రెడ్డి సహించకపోతే తానేం చేయాలని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో జగిత్యాల నియోజకవర్గ ముఖ్య నాయకులతో సీఎం రేవంత్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ 2023 ఎన్నికల్లో జీవన్‌రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు ఎంతగానో కష్టపడ్డారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆయన్ను కరీంనగర్ నుంచి పోటీ చేయాలని కోరామని, కానీ ఆయన నిజామాబాద్ నుంచే పోటీ చేస్తానన్నా.. టికెట్ ఇచ్చామని గుర్తు చేశారు. కానీ, దురదృష్టవశాత్తూ ఆయన ఓటమిపాలయ్యారన్నారు. ఎంపీగా పోటీ చేసిన జీవన్‌రెడ్డికి తన సొంత అసెంబ్లీ నియోజకవర్గం జగిత్యాలలో కూడా జనం ఓట్లు వేయలేదని, ఎందుకిలా జరిగిందో జీవన్‌రెడ్డి ఆత్మపరిశీలన చేసు కోవాలన్నారు. దుర్మార్గుడైన



కేసీఆర్‌తో జతకట్టి.. కార్యకర్తల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం మంత్రి పదవి రాలేదనే కారణంతోనే జీవన్‌రెడ్డి పార్టీ మారుతున్నారని విమర్శించారు. పదవి రాకపోవడానికి పార్టీ కారణం కాదని, పార్టీపై నెపం నెట్టాలని చూడడం సరికాదని అన్నారు. గతంలో 39మంది ప్రతిపక్ష ఎమ్మెల్యేలను తన పార్టీలోకి చేర్చుకొని మంత్రివర్గంలో తీసుకున్న కేసీఆర్‌కు జీవన్‌రెడ్డి ఎలా జై కొడతారని ప్రశ్నిం చారు.

## అదే వాస్తవం

### ఎట్టకేలకు తెల్సుకున్న కేటీఆర్

ఎట్టకేలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వాస్తవాన్ని తెలుసోగలిగారు. తాము అధికారంలో ఉన్నప్పుడు అనేక పొరపాట్లు చేశామని, ఆ పొరపాట్లను సరిదిద్దుకుంటా మన్నారు.



5లో..

## బిహార్ కొత్త సీఎం సమ్రాట్ చౌదరి

- నేడు ఉదయం 11 గంటలకు ప్రమాణం
- సీఎం పదవికి నితీశ్ రాజీనామా
- డిప్యూటీ సీఎం పదవి తీసుకోవటానికి నితీశ్ కుమారుడు నిశాంత్ విముఖత

**పాట్నా, ఏప్రిల్ 14:**

బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా బీజేపీ నేత సమ్రాట్ చౌదరి నేడు( బుధవారం) ప్రమాణం చేయనున్నారు. ఈ మేరకు మంగళవారం సమావేశమైన బీజేపీ శాసనసభాపక్షం ఆయనను తమ నాయకుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. బీజేపీ జాతీయాధ్యక్షుడు నితిన్ నబీన్, పార్టీ నేతలు బీఎల్ సంతోష్, వినోద్ తావ్డే, కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ల సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. అనంతరం, అసెంబ్లీ సెంట్రల్‌హాలులో ఎన్‌డీఏ శాసనసభాపక్షం భేటీ జరిగింది. బీజేపీ, జేడీయూ తదితర కూటమి పార్టీల ఎమ్మెల్యేలు హాజరయ్యారు. తమ నేతగా సమ్రాట్ చౌదరి పేరును ఖరారు చేశారు. సమావేశంలో ఉన్న నితీశ్‌కుమార్ పూల దండ వేసి సమ్రాట్‌ను అభినందించారు. ఈ సమయంలో, నితీశ్‌కు సమ్రాట్ చౌదరి పాదాభివందనం చేసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. అంతకుముందు, సీఎం నితీశ్ కుమార్ క్యాబినెట్‌ను సమావేశపర్చారు. తాను రాజీనామా చేయనున్నట్లు తెలిపి.. క్యాబినెట్ రద్దుకు సిఫార్సు చేశారు. రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అతా హస్నైన్‌ను లోక్‌భవన్‌లో కలిసి రాజీనామా లేఖను అందజేశారు. అనంతరం సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేస్తూ.. 'బిహార్ ప్రజల కోసం చాలా పని చేశాను. సీఎం పదవిని వీడాలని ఇటీవల నిర్ణయించుకున్నా. దీంట్లో భాగంగా గవర్నర్‌కు రాజీనామా లేఖను సమర్పించా. కొత్త ప్రభుత్వానికి నా సంపూర్ణ మార్గదర్శకత్వం, సహకారం ఉంటుంది' అని తెలిపారు.బీజేపీ,



ఎన్‌డీఏ నేతగా ఎన్నికైన నేపథ్యంలో సమ్రాట్ చౌదరి.. బీజేపీ రాష్ట్ర ఇంచార్జి వినోద్ తావ్డేతో కలిసి లోక్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌ను కలిశారు. ప్రభుత్వ ఏర్పాటుకు తాను సిద్ధమని తెలియజేశారు. కొత్త సీఎంగా ప్రమాణానికి సమ్రాట్ చౌదరిని గవర్నర్ ఆహ్వానించారు. బుధవారం ఉదయం 11 గంటలకు సమ్రాట్ చౌదరి ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఉంటుందని లోక్‌భవన్ ఒక ప్రకటనలో తెలిపింది. సమ్రాట్ చౌదరితోపాటు కొందరు మంత్రులు కూడా ప్రమాణం చేసే అవకాశం ఉందని, వచ్చే నెలలో క్యాబినెట్ విస్తరణ ఉంటుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మొత్తమ్మీద, బిహార్‌లో బీజేపీ సారథ్యంలో తొలి ప్రభుత్వం ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. ఈ నేపథ్యంలో సమ్రాట్ చౌదరి ఎక్స్‌లో ఓ పోస్ట్ పెట్టారు. 'రాష్ట్రంలోని ప్రతీ వ్యక్తి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రధాని మోదీ, బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్ మార్గదర్శకత్వంలో బిహార్‌ను మరింత అభివృద్ధి, మెరుగైన పాలన దిశగా నడిపిస్తా' అని పేర్కొన్నారు.

## చెన్నై చమక్..

- కోల్‌కతాపై ఘన విజయం
- ఘోరంగా విఫలమైన బ్యాటర్లు
- రాణించిన నూర్, శాంసన్

6లో..



ఐపీఎల్‌లో మాజీ చాంపియన్ చెన్నై సూపర్‌కింగ్స్(సీఎస్‌కే) వరస విజయాల జోరు కొనసాగుతున్నది. లీగ్‌లో తొలుత తడబడ్డ చెన్నై ఆ తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్‌పై విజయంతో గాడిలో పడింది. మంగళవారం సొంతగడ్డపై జరిగిన పోరులో చెన్నై 32 పరుగుల తేడాతో కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై ఘన విజయం సాధించింది.

## కాకా ,శ్రీపాద విగ్రహాలకు
# ఎంపీ వంశీ నివాళులు

**మంథని, ఏప్రిల్ 14 ( జనోదయ):**



పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ మంథనిలో డి. శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నిన్న ఢిల్లీలో ఉండటం వల్ల వర్ధంతికి హాజరు కాలే కపోయానని తెలిపారు. సర్పంచ్ స్థాయి నుంచి ఎదిగి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్‌గా పనిచేసి ఆ పదవికి వన్నె తెచ్చిన నాయకుడు శ్రీపాదరావు అని కొనియాడారు. కాకా వెంకటస్వామి, శ్రీపాదరావు కలిసి మంథని నియోజ కవర్గ అభివృద్ధికి కృషి చేశారని గుర్తుచేశారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా కాక వెంకటస్వామి, డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు కూడా నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశ యాలు అయిన సమానత్వం, సామాజిక న్యాయం, విద్యను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. టీఎస్ ఎన్‌పీ డీసీఎల్ కార్మికులు తమ సమస్యలు వివరించగా, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## అంబేద్కర్ ఆలోచన విధానాలను
# ముందుకు తీసుకెళ్తాం

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, ఏప్రిల్ 14 ( జనోదయ):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథని ప్రధాన చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ ఆలోచన విధానాలను ముందుకు తీసుకెళ్తామని కేవలం దళితులకు సంబంధించిన వారే కాదని, అన్ని వర్గాలకు అన్ని కులాలకు సంబంధించినటువంటి వారు అని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.మా నాయకుడు రాహుల్ గాంధీ ప్రతినిత్యం అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగాన్ని చేతిలో పెట్టుకొని వాటికి అనుగుణంగా ముందుకు పోవాలని తెలుపుతున్నారని అన్నారు. మా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నాయకత్వంలో అందరికీ మేలు జరగాలి, అందరు బాగుండాలని కోరుకుంటున్నాం అని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు లేని బడుగు, బలహీన వర్గాలకు ఇండ్లు ఇచ్చే కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. మంథని పట్టణంలో బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు మీద పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారి కోసం మంథనిలో బిఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ పెట్టడం జరుగుతుందని తెలిపారు. మా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని నియోజకవర్గ కేంద్రాలలో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పోటీ పరీ క్షలకు సమర్థమయ్యే విద్యార్థిని విద్యా ర్థులకు అవగాహన కలిగిన అధ్యాప కులతో విద్యాబోధన చేపించడం జరుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అంబేద్కర్ చూపించిన సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తామని వారి ఆశయం సాధనలో తమ వంతు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఎస్సీ సెల్ నాయకులు, సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి



**జనోదయ, హనుమకొండ, ఏప్రిల్ 14:**

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన ఘనంగా జరిగాయి.క్లబ్ ఆవరణలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సబ్బండ వర్గాలకు మార్గదర్శి

**-ప్రముఖ వ్యాపారవేత్త పోతు చంద్రశేఖర్**



**జనోదయ : వరంగల్ ప్రతినిధి:**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ ఏనుమాముల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వ్యాపారవేత్త పోతు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. "అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదు, సబ్బండ వర్గాలకు మార్గదర్శి. రాజ్యాంగంలో కార్మికులకు, మహిళలకు ఎన్నో హక్కులు కల్పించిన గొప్ప మహనీయుడు" అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, ఆయన చూపిన బాటలో నడవడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏనుమాముల అఖిలపక్ష నాయకులు, గ్రామస్తులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

## అంబేద్కర్‌ను
## ఏ ఒక్క కులానికో అంటగట్టొద్దు

**ప్రొఫెసర్ సంగని మల్లేశ్వర్**

**జనోదయ : వరంగల్ ప్రతినిధి:**



అంబేద్కర్‌ను ఏ ఒక్క కులానికో, ఒక మతానికో అంట గట్టవద్దు. అంబేద్కర్ అందరివాడు అని పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం పాస్ ఆధ్వర్యంలో హనుమ కొండలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ప్రొఫెసర్ మల్లేశ్వర్ మాట్లాడుతూ.. ఈ దేశ రాజ్యాంగం అందరిదైనప్పుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మాత్రం కొందరివాడు ఎలా అవుతాడు? ఆయన అందించిన ఫలాలు సబ్బండ వర్గాలకు ఏదో ఒక రూపంలో అం దుతున్నాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ తాడూరి శాస్త్రి, రాష్ట్ర పాస్ నాయకులు ఆచార్య బి. సురేష్ లాల్, ఆచార్య ఈసం నారాయణ, ఆచార్య తిరుమలి, మెరుగు బాబు యాదవ్, జిల్లా నాయకులు డాక్టర్ నల్లాని శ్రీనివాస్, డాక్టర్ వంగాల సుధాకర్, తాళ్లపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం సాక్షిగా
## చిన్నారికి చెవులు కుట్టే కార్యక్రమం

**జనోదయ : వరంగల్ ప్రతినిధి:**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా హనుమకొండలో వినూత్న కార్యక్ర మం చోటుచేసుకుంది. ప్రముఖ న్యాయవాది గంధం శివ కుమార్తె విశిష్ట సారకు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద చెవులు కుట్టే కార్యక్రమాన్ని మంగళవారం కన్నుల పం డువగా నిర్వహించారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగు ణంగా చిన్నారి జీవితం సాగాలనే సంకల్పంతో బంధువులు ఈ కార్యక్రమాన్ని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేశా రు. ఈ వేడుకకు అంబేద్కరైట్లు, బహుజన సంఘాల నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్ర మంలో గంధం కళ్యాణి, సిద్ధార్థ మౌర్య, సుమన్, శిరీష, తిరునగరి శేషు, బుట్టి శ్యామ్, ప్రభాకర్, రాజేందర్, సుభా ష్, యాకయ్య, ఎల్లయ్య, నరేందర్ నాయక్, గుజ్జుల శ్రీ ని వాస్ రెడ్డి, సంపత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి

**జనోదయ : బోడుప్పల్:** బోడుప్పల్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సాపుల రాములు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ, అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను స్థాపించిన మహనేత అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో తమ్మెర వెంకటేష్ , నూతన కమిటీ



మెంబర్ సింగారపు రవికుమార్ , అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ సిద్ధాంతాలను పాటిద్దాం

**జెఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర పధాన కార్యదర్శి డా.కానుగంటి రాజు**

**జనోదయ, హైదరాబాద్, ఏప్రిల్ 14:**

అంబేద్కర్ సిద్ధాంతాలను పాటిస్తూ.. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని జర్నలిస్ట్ సంక్షేమ సంఘం (జెఎస్ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కానుగంటి రాజు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. అంబేద్కర్ అన్ని వర్గాలకు చెందిన మహానుభావుడిని పేర్కొన్నారు. దేశంలోని అన్ని కులాలు మతాలు వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేశారని కొని యాడారు. కార్యక్రమంలో జె ఎస్ ఎస్ జాతీయ, రాష్ట్ర నాయకులు, టిఎంఆర్పిఎస్ నాయకులు, అంబేద్కర్ విద్యార్థి విభాగం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





సామాజిక న్యాయానికి మార్గదర్శకుడు

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

**ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి**

**జనోదయ : డి హీరేహాళ్ ఏప్రిల్ 14**

భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయానికి మార్గదర్శకుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, అని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కులు, కుల నిర్మూలన, మహిళా సాధికారత, మరియు సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు. విద్య, పోరాటం, వ్యవస్థీకరణ అనే సందేశంతో, రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు కల్పించి, సమసమాజ స్థాపనకు బాటలు వేశారు. అంబేద్కర్ రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని పొందుపరచి సామాజిక న్యాయానికి పునాది వేశారు. విదేశాలలో అలాగే దేశం నలుమూలల ఆయన ప్రసంగం కోసం కోట్ల మంది ఎదురు చూసేవారని ఇలా తన కృషి ద్వారా భారతదేశాన్ని ప్రపంచ చిత్రపటంలో ఒక ఉన్నత స్థానాన్ని కల్పించేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎనలేని కృషిని చేశారని ఈ సందర్భంగా అన్నారు కావున ప్రతి ఒక్క పౌరుడు ఆయనను ఆదర్శంగా తీసుకొని సమాజంలో కీర్తి ప్రతిష్టలు సంపాదించి కన్న తల్లి దండ్రులకు గ్రామానికి దేశానికి మంచి పేరు తీసుకు రావాలని ఈ సందర్భంగా అన్నారు.

# మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

**ప్రభుత్వ కార్యాలయలలో అంబేద్కర్ జయంతి వేడుకలు**

**జనోదయ : డి హీరేహాళ్ ఏప్రిల్ 14**



నిరుపేద కుటుంబంలో జన్మించి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, చరిత్రలో నిలిచిపోయిన ఒక మహనీయ వ్యక్తి అని సూపర్డెంట్ బలరాం అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఉన్నటువంటి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం అంబేద్కర్ గురించి మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు. కుల వివక్షకు వ్యతిరేకంగా, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం, మహిళా సాధికారత కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. విద్య, సంఘటితం, పోరాటం అనే నినాదంతో ఆయన సమాజంలో మార్పు తీసుకువచ్చారు. అంటరానితనాన్ని రూపుమాపడానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 17ద్వారా చట్టపరమైన అడ్డుకట్ట వేశారు. సామాజిక, ఆర్థిక సమానత్వం కోసం 'బహిష్కృత హితకారిణి సభ' స్థాపించి పోరాడారు రిజర్వేషన్ల వ్యవస్థ ద్వారా చారిత్రకంగా వెనుకబడిన వర్గాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అవకాశాలు కల్పించారన్నారు..హిందూ కోడ్ బిల్' ద్వారా మహిళలకు ఆస్తి హక్కు, విడాకులు, పునర్వివాహ హక్కుల కోసం కృషి చేసి లింగ సమానత్వానికి పునాదులు వేశారు. 8 గంటల పనిదినం, కార్మిక సంఘాల హక్కులు, కనీస వేతనాల చట్టం వంటి వాటికి రూపకల్పన చేశారు. కావున అలాంటి వ్యక్తి అడుగుజాడల్లో మనందరం పయనించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని ఈ సందర్భంగా అన్నారు .ఈ కార్యక్రమం నందు ఈవోపీఆర్డి యోగానంద, జూనియర్ అసిస్టెంట్ నారాయణస్వామి, వైద్య సిబ్బంది విజయలక్ష్మి, దానప్ప తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- **మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**
- **మహిళా సాధికారతకు వీ-హబ్ కీలక వేదిక**
- **డిజిటల్ లిటరసీ, ఏఐ శిక్షణతో కొత్త అవకాశాలు**

**జనోదయ : పెద్దపల్లి, ఏప్రిల్-14:**

మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలో వీ-హబ్‌ను ప్రారంభించారు.వీ-హబ్ మహిళా సాధికారతకు శక్తివంతమైన వేదికగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. మహిళలు చిన్న వ్యాపారాల నుంచి సి ఇ ఓ స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో ఈ సంస్థ పనిచేస్తుందన్నారు. ఎసెచ్జీ ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్ అవకాశాలు కల్పించి మహిళలను ఆర్థికంగా బలపరుస్తామని తెలిపారు.టి-ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికీ ఆధునిక విద్య అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో భవిష్యత్తులో విస్తృత ఉపాధి అవకాశాలు ఉంటాయని, విద్యార్థులు చిన్న వయసులోనే ఏ ఐ టూల్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.రామగుండం, పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ ప్రాంతాల్లో డిజిటల్ లిటరసీ సమ్మర్ క్యాంపులు నిర్వహించి, తరువాత జిల్లావ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపారు. టాస్క్ సెంటర్ ద్వారా యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందిస్తున్నామని, ఇప్పటికే అనేక మంది మంచి ఉద్యోగాలు పొందారని చెప్పారు.ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు ఆకర్షణీయమైన ప్యాకింగ్, బ్రాండింగ్ అవసరమని సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, వీ-హబ్ ద్వారా ఎస్ హెచ్ జీ ఉత్పత్తులకు అనుమతులు, మార్కెటింగ్, నాణ్యత మెరుగుదలలో సహకారం లభిస్తుందని తెలిపారు.రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, మహిళా పారిశ్రామికవేత్తలకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు రామగుండంలో మరో వీ-హబ్ ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.







# త్వరలో రామగుండంలో

# అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తాం

**అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**

**జనోదయ : గోదావరిఖని, ఏప్రిల్ 14:**

అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రామగుండం నగరంలో త్వరలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ఐ టి , పరిశ్రమల శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. రామ గుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మునిసిపల్ టి జంక్షన్ వద్ద మంగళ వారం నిర్వహించిన అంబేద్కర్ జయంతోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ ఎ ఎస్ , ఐ పి ఎస్ , గ్రూప్ వన్ , టూ , త్రీ , ఫోర్ లాంటి పోటీ పరీక్షల్లో విజ యం సాధించడానికి స్థానిక నిరుపేద అభ్యర్థులు వ్యయ ప్రయాసల కోర్చి ఢిల్లీ, హైద్రాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికుడైన సాంఘీక సంక్షేమ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారం తో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేసి అన్ని వసతులు కల్పించి త్వరలోనే అందుబాటులోకి తెస్తామని అన్నారు. స్థానిక ఎం ఎల్ ఎ విజ్ఞప్తి మేరకు నాలెడ్జ్ సెంటర్ తో పాటు అనువైన స్థలాన్ని గుర్తించి అంబేద్కర్ కమ్యూనిటి హాల్ కూడా నిర్మిస్తామని ఇందుకు అవస రమైన నిధులు కూడా సమకూ రుస్తామని అన్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే బాబా అంబేద్కర్ ఆశయాల సాధనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. అన్ని వర్గాల కు న్యాయం జరగాలని , మహిళల గౌరవం , ఆత్మాభిమానం ఇనుమ డించాలనే అంబేద్కర్ ఆలోచనా విధానానికి అనుగుణంగా తమ ప్రభుత్వ పథకాల రూపకల్పన జరుగుతున్నదని అన్నారు. రామ గుండం నగరంలో దళిత వాడలలో అభివృద్ధి పనులు చేపట్టడానికి ఈ రెండేళ్ల కాలంలో 14 కోట్ల రూపాయలు , సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా బ్యాంక్ లింకేజీ కింద మరో 14 కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగిందని వెల్లడించారు. ఇంకా ఎన్ని నిధులైనా వెచ్చించడానికి సిద్దంగా ఉన్నామని అన్నారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. రామగుండం నగర ప్రజలు డైనమిక్ వైబ్రెంట్ అని అభివృద్ధి, సంక్షేమానికి సంబందించి మంచి సూచనలు చేస్తే వాటిని ప్రభుత్వ పరంగా ముందుకు తీసుకెళతామని అన్నారు. రామగుండం శాసన సభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశానికి లేని గొప్ప రాజ్యాంగాన్ని మన దేశానికి అందించిన ఘనత డా. బి . ఆర్ . అంబేద్కర్ దని అన్నారు. అంబేద్కర్ చూపిన మార్గం లో పయనిస్తూ నిరుపేదలకు , మహిళలకు సంక్షేమ ఫలాలు దక్కేలా పని చేస్తున్నామని అన్నారు. రామగుండం నగరంలో ఇప్పటికే 2300 మందికి ప్రయోజనం కలిగేలా రూ 15 కోట్ల రూపాయల సబ్సిడీ రుణాలు మంజూరు చేశామని అన్నారు. మహిళలు నుం దుకు వస్తే రూ 30లక్షల నుండి రూ 3.00 కోట్ల రూపాయల వరకు కూడా రుణాలు ఇప్పించి స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన ప్రోత్సాహిస్తామని అన్నారు. దళిత వాడల్లో అభివృద్ధి పనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. సిమ్స్ వైద్య కళాశాలకు వెళ్లే దారిలో సింగరేణి అధీనం లో ఉన్న నిరుపయోగ స్థలాన్ని అంబేద్కర్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఈ పార్కులో రెండు అంతస్థులపైన 20 అడుగుల ఎత్తు లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. రెండతస్థుల భవనాన్ని నాలెడ్జ్ సెంటర్‌గా వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఎన్ టి పి సి స్వాధీనం లో ఉన్న ఖాజిపల్లి లోని 16 ఎకరాల స్థలం అప్పగిస్తే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ కు శాశ్వత భవనం నిర్మిస్తామని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను నిరంతరం కొనసాగిద్దామని పిలుపు నిచ్చారు. సభాధ్యక్షులు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ గతంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నామ మాత్రంగా నిర్వహించే వారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నా మని అన్నారు. కేవలం ఒక వ్యక్తిగా కాకుండా, కోట్లాది మంది ప్రజల ఆశలకు, ఆశయాలకు ప్రతిరూపంగా నిలిచిన స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ అని అన్నారు. ఎన్నో బిజీ కార్యక్రమాలున్నప్పటికీ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు అత్యంత ప్రాధాన్యమిస్తూ రామగుండం నగరంలో నిర్వహిస్తున్న అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నం దుకు కృతజ్ఞతలు తెలిపారు. రామగుండం నగరంపై శ్రీధర్ బాబుకు అభిమానం ఎక్కువని అన్నారు. రామగుండం నగర అభివృద్ధికి ఏమీ అడిగినా కాదన కుండా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి మంజూరు చేయిస్తారని అన్నారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ మహిళలు ఎవరిపై ఆధార పడకుండా తమ కాళ్ళ మీద తాము నిలదొక్కుకోవాలని రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ అవకాశం కల్పించారని అన్నారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన సదవ కాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు , పేదలు పైకెదగాలని అన్నారు. కాగా ఈ సందర్భంగా భారత రాజ్యాంగం లోని ముఖ్య లక్షణాలను పేర్కొం టూ మాజీ బి సి కమిషన్ ఛైర్మన్ బి. సి. రాములు రూపొందించిన పుస్తకాన్ని సభికులకు రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. అంబేద్కర్ ప్రజలకు కల్పించిన హక్కులు , భాధ్యతలు రాజ్యాంగశీ గొప్పతనం ప్రతి ఒక్కరికీ చేరువ చేయాలనే తలంపుతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు రామ గుండం నగర మేయర్ మహంకాళి స్వామి , కమిషనర్ అరుణ శ్రీ తెలిపారు. మునుపెన్న డూ లేని విధంగా సభికులందరికీ భోజన ఏర్పాట్లు చేశారు. మేయర్ , కమిషనర్ స్వయంగా వడ్డించే కార్యక్రమంలో పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో చేసిన ఘనమైన ఏర్పాట్లను , భారత రాజ్యాంగం ముఖ్య లక్షణాల పుస్తకాన్ని పంపిణీ చేయాలనే ఆలోచనను మంత్రి , ఎం ఎల్ ఎ అభినందించారు. మంచి కార్యక్రమంగా అభివర్ణిం చారు. ఇదిలా ఉండగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సభా ప్రాంగణం లో అరైవ్ -- అలైవ్ కార్యక్రమం లో భాగంగా రహదారి భద్రత పై అవగాహన కల్పించడంతో పాటు ప్రతిజ్ఞ చేయించారు. అంబేద్కర్ పై తెలంగాణ కళాజాతాల బృందం ఆలపించిన గేయాలు ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య తో పాటు పలువురు కార్పొరేటర్లు , రామ గుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా , ఎసిపి ఎం . రమేష్ , సి ఐ ఇంద్రసేనా రెడ్డి , సింగరేణి ఆర్ జి వన్ జి ఎం లలిత్ కుమార్ తో పాటు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నా యకులు , ఉత్సవ కమిటీ ప్రతిని ధులు కాశీపెల్లి సతీష్ , మైస రాజేష్ , న్యాతరి రాయమల్లు , కొంకటి లక్ష్మణ్ ,పోషశీ , వివిధ పార్టీల నాయకులు , మెప్మా ఆర్ పి లు , అంగన్ వాడీ కార్యకర్తలు , అధికారులు పాల్గొన్నారు.



## ప్రతి ఆడబిడ్డ కళ్ళలో సంతోషం చూడడమే లక్ష్యం

**- ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్**

**జనోదయ, గోదావరిఖని, ఏప్రిల్ 14:**

ప్రతి ఆడబిడ్డ కళ్ళలో సంతోషం చూడడమే తన లక్ష్యమని, రామగుండం నియోజకవర్గంలో పేద కుటుంబం లేకుండా చేయడమే తన లక్ష్యమని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంతర్గాం మండలానికి చెందిన 26, కళ్యాణ లక్ష్మి, 2 షాదీ ముబారక్ చెక్కులను స్థానిక నాయకులు, అధికారులతో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...అంతర్గాం మండలంలో 2 కోట్లతో పాలకుర్తి మండలంలో 2 కోట్లతో మహిళ భవన్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ నగరానికి అభివృద్ధి చేయాలి అనే ఆలోచనతో ముందుకు వెళుతున్న ప్రతి నిరుపేద కుటుంబాలకు గుర్తించి తెలంగాణ ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి అందే విధంగా చేస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి గల్లీలో రోడ్లు, డ్రైనేజీ లైటింగ్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని, జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు



కూడా సహకరించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులు, అధికారులు ఉన్నారు



# అదే వాస్తవం

## ఎట్టకేలకు తెల్సుకున్న కేటీఆర్




ఎట్టకేలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వాస్తవాన్ని తెలుసోగలిగారు. తాము అధికారంలో ఉన్నప్పుడు అనేక పొరపాట్లు చేశామని, ఆ పొరపాట్లను సరిదిద్దుకుంటా మన్నారు.ఇక మీదట కార్యకర్తలే కేంద్రంగా రాజకీయాలు చేస్తామని కూడా ఆయన అన్నారు. గడిచిన ఎన్నికల్లో కొన్ని జిల్లాల్లో నాటి బీఆర్ఎస్ సిట్టింగు శాసనసభ్యుల స్థానాలను కొన్నింటిని మార్చి ఉండి ఉంటే మళ్ళీ అధికారం బీఆర్ఎస్‌కే దక్కి ఉండేదన్న అభిప్రయాన్ని వ్యక్తం చేశారు.

- గత పాలనలో తప్పులు చేశామని అంగీకరించిన చిన్న సార్
- సరిదిద్దుకుంటామని భేషైన ప్రకటన
- సిట్టింగులను మార్చి ఉండాల్సిందన్న అభిప్రాయం వ్యక్తం
- కే.ఆర్ ఉన్నమాట ఎండగట్టిన అంశాలే నేటి కేటీఆర్ నోటి వెంట వెలుడిని మాటలు



**ఎట్టకేలకు** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వాస్తవాన్ని తెలుసోగలిగారు.తాము అధికారంలో ఉన్నప్పుడు అనేక పొరపాట్లు చేశామని, ఆ పొరపాట్లను సరిదిద్దుకుంటా మన్నారు.ఇక మీదట కార్యకర్తలే కేంద్రంగా రాజకీయాలు చేస్తామని కూడా ఆయన అన్నారు.గడిచిన ఎన్నికల్లో కొన్ని జిల్లాల్లో నాటి బీఆర్ఎస్ సిట్టింగు శాసనసభ్యుల స్థానాలను కొన్నింటిని మార్చి ఉండి ఉంటే మళ్ళీ బీఆర్ఎస్‌కే అధికారం వచ్చి ఉండేదన్న అభిప్రయాన్ని వ్యక్తం చేశారు.సిట్టింగు స్థానాలను మార్చిన నియోజకవర్గాల్లో ఫలితాలు అనుకూలంగా వచ్చాయని కేటీఆర్ గత పొరపాట్లను మంచిర్యాల జిల్లాలో పర్యటించిన సందర్భంగా నిర్మొహమాటంగా చెప్పారు.ఆదివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంచిర్యాలలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు.గత బీఆర్ఎస్ పాలనలో పొరపాట్లు చేశామని వాటిని సరిచేసుకుని ముందుకు వెళతామన్నారు.కార్యకర్తలే కేంద్రంగా రాజకీయాలు చేస్తామన్నారు. పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి పాదయాత్ర చేస్తానని కేటీఆర్ తెలిపారు. అదేవిధంగా తన సోదరి కవిత కొత్తపార్టీ విషయంపైన కూడా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.పార్టీ ఏర్పాటు నిర్ణయం ఆమె




వ్యక్తిగత వ్యవహారమని, వ్యక్తిగతంగా ఏర్పాటు చేసే పార్టీలకు ఓట్లు వేయరన్నారు.పిల్లలు తల్లిదండ్రులను సంతోషపెట్టకున్నా పర్వాలేదు కానీ ఏడిపించొద్దనే చురకలు వేశారు.గడిచిన ఎన్నికల్లో ఓటమి అనంతరం కేటీఆర్ నోటి నుంచి గతంలో ఇలాంటి వ్యాఖ్యలు రాలేదు.మరి ఇన్నాళ్లకు కేటీఆర్ గత ఎన్నికల్లో ఓటమికి కారణాలు తెలుసుకోగలిగారా? అనే చర్చ నడుస్తోంది. వాస్తవానికి గడిచిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోబోతోందని, ప్రజల్లో వ్యతిరేకత ఉందని, నాటి బీఆర్ఎస్ సిట్టింగు శాసనసభ్యుల దారుణాలతో కారు బోల్తాపడుతోందని వాస్తవం పత్రికలో కేఆర్ ఉన్నమాట శీర్షికలో లెక్కకు మించి కథనాలు రాయడం అందరికీ తెల్సిందే. ముఖ్యంగా నాటి బీఆర్ఎస్ సిట్టింగు శాసనసభ్యుల్లో అనేక మంది అనేక అరాచకాలకు కేంద్రంగా మారారని ఎండగట్టడం చూశాం.సింగరేణి గనుల్లో కారు బోల్తా అనేక కథనం కూడా ఎన్నికల ముందు ప్రచురితం చేశాం. రామగుండం కమిషనరేట్ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరాచకాలు తారాస్థాయికి చేరాయని ఎండగట్టాం.వీరికే మళ్ళీ పార్టీ టికెట్లు ఇస్తే ఒక్కరూ కూడా గెలిచే అవకాశం లేదని వాస్తవం పత్రిక క్షేత్రస్థాయి సర్వే రిపోర్టును ప్రచురితం కూడా చేశాం.ముఖ్యంగా ఇలాంటి ఎమ్మెల్యేల ఆగడాలను అరికట్టాల్సిన పార్టీ అగ్రనేత కేటీఆరే ఇలాంటివారికి అండగా ఉన్నారంటూ తీవ్ర స్థాయిలో వార్తలను ప్రచురితం చేశాం.నాడు వాస్తవాలను పార్టీ అధిష్టానం ఏ కోశాన పట్టించుకోలేదు. క్షేత్రస్థాయి పరిస్థితులను సరిదిద్దుకునే ప్రయత్నమే చేయలేదు.ముఖ్యంగా కేటీఆర్ అహంకార వైఖరి కూడా పార్టీ ఓటమికి కారణమైందనే విషయం పలుమార్లు హెచ్చరించాం.కేసీఆర్,కేటీఆర్ ప్రజలతో మమేకం కారు.వారి దర్శనం దక్కడం అసాధ్యమే అంటూ పలుమార్లు కథనాల రూపంలో రాశాం.అన్నింటికన్నా ముఖ్యంగా బీఆర్ఎస్ ఓటమికి రామగుండం కమిషనరేట్ పరిధిలో అక్రమ కేసుల బనాయింపులు పార్టీ కొంపముంచాయి. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌లో ప్రభావంతో ఈ కమిషనరేట్ పరిధిలో ఎందరో అమాయకుల మీద కేసులను బనాయించడంతో పార్టీపైన తీవ్ర ప్రభావం చూపింది.అదేవిధంగా సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలంతా అనేక అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు..వీరిని తప్పించి కొత్తవారికి పార్టీ టికెట్లు ఇస్తే గెలిచే అవకాశం ఉందంటూ వాస్తవం పత్రికలో సింగరేణి గనుల్లో కారు గల్లంతు అనే శీర్షికన కథనం ప్రచురితం చేశాం.ఆ కథనం నూటికి నూరుశాతం నిజమైంది. గడిచిన ఎన్నికల్లో బొగ్గు గనుల్లో కారు గల్లంతైంది.ఇలా ఒకటా రెండా అనేక తప్పిదాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూనే వచ్చాం.అంతెందుకు సిరిసిల్లలో కూడా కేటీఆర్ మెజార్టీ ఘననీయంగా తగ్గనున్నదని అనేక సందర్భాల్లో వార్తలను ప్రచురితం చేసిన విషయం తెల్సిందే.గడిచిన ఎన్నికల ముందు మంథని టు మధిర అదే ఊపు.. అదే గాలి..గెలిచేది కాంగ్రెస్సే అంటూ ఒక క్షేత్రస్థాయి పరిస్థితులను అద్దంపడుతూ కే.ఆర్ ఉన్నమాట శీర్షికన ప్రచురితం చేసిన విషయం అశేష పాఠకులకు తెల్సిందే.ఇలా అనేక రూపాల్లో గత బీఆర్ఎస్ పాలనపై ఎప్పటికప్పుడు వాస్తవ పరిస్థితులను అద్దం పట్టిన సంగతి తెల్సిందే.ఇదంతా ఎందుకు వివరించాల్సి వచ్చిందంటే..ఆదివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాము గతంలో పొరపాట్లు చేశామని..వాటిని సరిదిద్దుకుంటామని ప్రస్తావించడం అభినందించాల్సిందే.పొరపాట్లు అందరూ చేస్తారు..వాటిని అంగీకరించి సరిచేసుకునే ప్రయత్నం చేయడం నిజంగా గొప్ప విషయమే.ఇప్పుడు కేటీఆర్ కూడా తమ గత పొరపాట్లను సరిద్దికుంటామని చెప్పడం గమనార్హం.సిట్టింగులను మార్చి ఉండి ఉంటే బాగుండేదని ఇక కార్యకర్తలను పట్టించుకుంటామని కేటీఆర్ చెప్పారంటే గతంతో కార్యకర్తలకు దూరంగా ఉన్నామని అంగీకరించడమే అవుతుంది.

కోటరీలు,భజనపరుల నడుమే కేటీఆర్ రాజకీయం నడవడం పార్టీ ఓటమికి కారణాల్లో ఒకటిగానే చెప్పవచ్చు. కేసీఆర్,కేటీఆర్ జనాల్లో మమేకం కారని,వారి దర్శనం దక్కదనే విషయం గతంలో చూశాం.ఈ విషయం పార్టీకి తీరని నష్టాన్ని మిగిల్చిన విషయం ఇప్పుడు కేటీఆర్ మాటల్లో ధృవీకరణ అయింది.మరి కేటీఆర్ నిజంగా తమ పొరపాట్లను గుర్తించారో లేక ఏదో మాట్లాడాలని మాట్లాడారో తెలియదు కానీ ఆయన మాటలను స్వాగతించాలి. తాము పొరపాట్లు చేశాం..వాటిని సరిదిద్దుకుని పార్టీని మళ్ళీ అధికారంలోకి తీసుకొస్తామని చెప్పడంలో చిత్తశుద్ధి ఉందా లేదా? అన్నది రానున్న రోజుల్లో తేలిపోతుంది.అన్నింటికన్నా ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ఏం జరుగుతోంది? ప్రజలు ఏం కోరుకుంటున్నారు? వారి బాగోగులను స్వయంగా పరిశీలిస్తేనే జనం మెచ్చిన నాయకుడు కాగలుగుతారు.కేటీఆర్ నేడో రేపో సీఎంగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారంటూ భజన మీడియాలు ఊదరగొట్టే ప్రచారం చేయడం చూశాం.ఆ సందర్భంలో సీఎంగా కేటీఆర్ సరైనోడే ..కానీ..అనే శీర్షికన పతాక వార్త ప్రచురితం చేశాం. కేసీఆర్ వారసుడిగా సీఎంగా కేటీఆర్‌కి అన్ని అర్హతలున్నాయని,ఆయనకు విద్య,నైపుణ్యం పుష్కలంగా ఉన్నాయని కానీ ఆయన జన నాయకుడు కాదని విమర్శించాం.జనంలో మమేకం కాకుండా కోటరీ,భజన నేతలు, భారీ కాన్వాయ్‌ల మధ్యనే ఆయన రాజకీయం ఉందని విమర్శనాత్మక కథనం


# అందని నేత
## కారు ట్రబుల్‌కు ప్రధాన కారకుడు చిన్నసారే?
- ప్రజానేతగా ఎదగని వైనం కిందిస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకోలేని నైజం
- కోటరీ రాజకీయాలు మందీ మార్బలాలు భజనపరులకు అందలం సామాన్యులకు దక్కని దర్శనం సిట్టింగుల ఆగడాలపై పట్టింపులేని యవ్వారం

వివరాలు..06లో..

కె.ఆర్ ఉన్నమాట

మూడోసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధించాలని బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ పెట్టుకున్న ఆశలు ఆవిరయ్యేలా ప్రస్తుత పరిస్థితి ఉంది. ఈ ఎన్నికల్లో చాలా నియోజకవర్గాల్లో కారు స్పీడ్‌కు పూర్తిస్థాయిలో బ్రేకులు పడేలా ఉన్నట్లు క్షేత్రస్థాయిలోని ప్రజానాడి తేటతెల్లం చేస్తోంది.దీనికి ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకతతోపాటు అనేక స్వీయ తప్పిదాలు కూడా ప్రధాన కారణంగా ఉన్నాయి.ముఖ్యంగా సీఎం కేసీఆర్, ఆయన తనయుడు మంత్రి కేటీఆర్ ప్రజల్లో ఉండి ప్రజానేతలుగా తమని తాము మలచుకోక పోవడమే నేటి దుస్థితికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు.

వాస్తవం

morning edition Page 1
Source:https://epaper.vasthavamdaily.com/clip/26396

ప్రచురితం చేశాం.దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డితోపాటు ఆయన కుమారుడు ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌తోపాటు పలువురు నేతలు ప్రజల్లో మమేకం అవడంతోనే జననేతలుగా ఎదిగారని కేటీఆర్ విషయంలో ఇది పెద్ద వైఫల్యం అని చెప్పాం.ఇప్పుడు ఈ లోపాన్ని కేటీఆర్ గమనించుకున్నట్లున్నది..రానున్న రోజుల్లో పాదయాత్ర చేస్తా అని కేటీఆర్ ప్రకటించడం ఈ లోపాన్ని అధిగమనించడానికేనని అర్థం చేసుకోవాలి.ఏది ఏమైనప్పటికీ రానున్న రోజుల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జననేతగా ఎదిగే రాజకీయ మార్గాన్ని ఎంచుకున్నారనే చెప్పవచ్చు.ఇది ఆ పార్టీకి నూటికి నూరుశాతం మేలు చేసే అంశమే.గత తప్పులను సరిదిద్దుకుని కార్యకర్తలే కేంద్రంగా రాజకీయాలు చేస్తామని చెప్పడం ద్వారా పార్టీ కార్యకర్తలకు నిత్యం అందుంబాటులో ఉంటాననే సంకేతం ఇవ్వడం కేటీఆర్ ఇస్తున్నారు.ఇవన్నీ కేటీఆర్ తనకు తాను తెల్సుకున్న వాస్తవాలో లేక ఎవరైనా రాజకీయ వ్యూహకర్త ఇచ్చిన సలహాలో కానీ సరైన మార్గాన్నే కేటీఆర్ ఎంచుకున్నారనుకోవాలి.మరి ఈ మార్గాన్ని చిత్తశుద్ధితో ఆచరించినప్పుడే అనుకున్న ఫలితాలు అందుతాయి. ఇక అనేక తప్పిదాలతో కేసీఆర్ కారు బోల్తాపడి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సీఎంగా రేవంత్ ప్రమాణం చేశారు.బీఆర్ఎస్ పొరపాట్లను అస్త్రంగా మలచుకుని అధికారాన్ని అందుకున్న రేవంత్ రెడ్డి కూడా అనేక పొరపాట్లను పదేపదే చేస్తున్నారు. సరిదిద్దుకునే ప్రయత్నమే చేయడం లేదు.అటు ఇంటా..ఇటు బయట ఆయన మీద తీవ్ర అసంతృప్తి ఉంది.క్షేత్రస్థాయిలో కేసీఆర్ సర్కారే నయం అనే వాస్తవం ప్రజల్లో బలంగా ఉంది.నాడు కేసీఆర్ సర్కార్‌కి వ్యతిరేకంగా ఏం నడుస్తోంది.. అంతా చేయి అంటున్నారు అని ప్రజల్లో వైరస్‌లా ఉన్న మౌత్‌టాక్‌ని వివరించాం..ఇప్పుడు కూడా ఆ..ఏం నడస్తోందంటే కేసీఆరే నయం అనే మౌత్‌టాక్ జనాల్లో బలంగా ఉంది. అన్నింటికన్నా ముఖ్యంగా సీఎం రేవంత్ నోటిదురుసు మొత్తం పార్టీనే ముంచే ప్రధాన కారణంగా ఉంది.కేసీఆర్,కేటీఆర్‌లను మించిన అహంభావం రేవంత్‌లో ప్రజలు గమనిస్తున్నారు.వీటన్నింటికి తోడు పాలన మీద రెండేళ్లు పూర్తయినా పట్టు సంపాదించకపోవడం అతిపెద్ద వైఫల్యంగా చెప్పవచ్చు.కేవలం పచ్చ భజన మీడియానే నమ్ముకున్న రేవంత్ క్షేత్రస్థాయి వాస్తవాలను గుర్తెరగ లేకపోతున్నారు.ఇలా గత కేసీఆర్ సర్కార్ మాదిరిగానే పరిస్థితులు చేయిదాటక ముందే సరిదిద్దుకోక అంతా అయిపోయాక ఆకుల పట్టుకున్నట్లే రేవంత్ సర్కార్ పరిస్థితి ఉండబోతున్నదనేది వాస్తవం.నాడు కేసీఆర్ అయినా నేడు రేవంత్ అయినా ఒక్కటే.. జనం నాడి పసిగట్టలేక కోటరీలు, భజనపరుల నడుమే కాలం గడుపుతూ పార్టీ జెండాలు మోసిన నిజమైన కార్యకర్తలను, ఓట్లేసిన జనాలను పట్టించుకోకపోతే పతనం తప్పదు.నాడు కేసీఆర్‌కు పట్టిన పరిస్థితే రేపటిరోజున రేవంత్‌కు ఉండబోతోంది.ఇదే నూటికి నూరుశాతం చూడబోయే వాస్తవం.

.....................

మానసాని కృష్ణారెడ్డి
9618616110
..............

# ఇక 850 లోక్‌సభ సీట్లు

**మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించడమే లక్ష్యంగా లోక్‌సభ సీట్లు భారీగా పెంచేందుకు రంగం సిద్ధమైంది. దీనికి సంబంధించిన మూడు కీలక ముసాయిదా బిల్లులను కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సభ్యులకు పంపిణీ చేసింది. ఒకటి.. మహిళా కోటా అమలుకు వీలుగా లోక్‌సభ సీట్లను ప్రస్తుతం ఉన్న 543 నుంచి గరిష్ఠంగా 850కి పెంచే 131వ రాజ్యాంగ సవరణ బిల్లు. పెరిగే స్థానాల్లో 815 సీట్లు రాష్ట్రాల నుంచి, 35 సీట్లు కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ఉండేలా ఈ బిల్లులో ప్రతిపాదించారు.**

- **రాష్ట్రాల్లో 815.. యూటీల్లో 35కు మించకుండా స్థానాలు**
- **2011 జనాభా లెక్కల ఆధారంగానే పునర్విభజన**
- **చట్టసభల్లో మహిళలకు 33 శాతం కోటా**
- **లోక్‌సభ స్థానాలను పెంచడం కోసం 3 కీలక బిల్లులు**
- **ముసాయిదా బిల్లులను సర్క్యులేట్ చేసిన ప్రభుత్వం**
- **అన్ని రాష్ట్రాలకూ 50 శాతం సీట్ల పెంపు ప్రస్తావన లేదు**
- **సుప్రీం న్యాయమూర్తి నేతృత్వంలో డీలిమిటేషన్ కమిషన్**



## మహిళా రిజర్వేషన్‌తో కొత్త యుగం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 :** మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించడమే లక్ష్యంగా లోక్‌సభ సీట్లు భారీగా పెంచేందుకు రంగం సిద్ధమైంది. దీనికి సంబంధించిన మూడు కీలక ముసాయిదా బిల్లులను కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సభ్యులకు పంపిణీ చేసింది. ఒకటి.. మహిళా కోటా అమలుకు వీలుగా లోక్‌సభ సీట్లను ప్రస్తుతం ఉన్న 543 నుంచి గరిష్ఠంగా 850కి పెంచే 131వ రాజ్యాంగ సవరణ బిల్లు. పెరిగే స్థానాల్లో 815 సీట్లు రాష్ట్రాల నుంచి, 35 సీట్లు కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ఉండేలా ఈ బిల్లులో ప్రతిపాదించారు. రెండోది.. 2011 నాటి జనాభా గణాంకాల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరిపేందుకు వీలు కల్పించే బిల్లు. మూడోది.. శాసనసభలను కూడా కలిగి ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలైన ఢిల్లీ, జమ్ముకశ్మీర్, పుదుచ్చేరిల్లో కూడా 33 శాతం కోటా అమలుకు వీలు కల్పించే బిల్లు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు గురువారం నుంచి జరుగుతాయనగా.. సోమవారం అర్ధరాత్రి కేంద్ర ప్రభుత్వం ఎంపీలకు ఈ బిల్లుల ముసాయిదాలను పంపిణీ చేసింది. డీలిమిటేషన్‌లో భాగంగా ప్రతి రాష్ట్రంలోనూ 50 శాతం సీట్లు పెంచుతామని, ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదని బీజేపీ నేతలు, మంత్రులు కొద్దిరోజులుగా విస్తృతంగా ప్రచారం చేశారుగానీ.. ఈ బిల్లుల్లో ఎక్కడా ఆ ప్రస్తావన లేదు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడమే లక్ష్యంగా పునర్వ్యవస్థీకరణ చేపడుతున్నట్టు మాత్రమే బిల్లులో పేర్కొన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారమే డీలిమిటేషన్ జరగాలని పేర్కొన్నారు. అయితే.. సీట్లకు సంబంధించి రాష్ట్రాలవారీగా తుది స్థానాల సంఖ్యను డీలిమిటేషన్ కమిషనే నిర్ణయిస్తుంది కాబట్టి బిల్లులో నిర్ణీత శాతాన్నిగానీ, సంఖ్యనుగానీ ప్రత్యేకంగా పేర్కొనలేదని ఎన్డీయే వర్గాలు వెల్లడించాయి. ఐదు దశాబ్దాలుగా స్తంభించిపోయిన నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియకు, మహిళా కోటాకు రంగం సిద్ధం కావడంతో రాజకీయాల్లో కొత్త సమీకరణలు చోటుచేసుకోనున్నాయి. 2026లో జరిగే జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేపట్టాలంటే ఆలస్యమవుతుంది కాబట్టి.. అప్పటిదాకా ఆ ప్రక్రియను వాయిదా వేయలేం కాబట్టి.. ఇప్పటికే జరిగిన (2011) జనగణన ప్రకారమే డీలిమిటేషన్ ప్రక్రియను నిర్వహించాలని నిర్ణయించినట్లు కేంద్రం ముసాయిదా బిల్లులో పేర్కొంది. ప్రతి జనగణన తర్వాత లోక్ సభ సీట్లను సర్దుబాటు చేయాలని రాజ్యాంగంలోని 82వ అధికరణలో పేర్కొన్న నిబంధనను తొలగించింది. ఇకపై ఏ జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టాలనే విషయాన్ని పార్లమెంటే నిర్దేశిస్తుంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటవుతుందని బిల్లులో పేర్కొంది. రాష్ట్రాలవారీగా సీట్లను కేటాయించడం, నియోజకవర్గాల సరిహద్దులను తిరిగి రూపొందించడం, ఎస్సీ, ఎస్టీలు, మహిళలకు రిజర్వేషన్లు కేటాయించడం వంటి బాధ్యతలను కమిషన్‌కు అప్పగిస్తారు. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల్లో మహిళలకు మూడోవంతు సీట్లు కేటాయించాలని, ఎస్సీ, ఎస్టీ కోటాలకు కూడా ఇది వర్తిస్తుందని బిల్లులో పేర్కొన్నారు. ఇక, డీలిమిటేషన్ కమిషన్‌కు చైర్మన్‌గా సుప్రీంకోర్టు ప్రస్తుత లేదా మాజీ న్యాయమూర్తి సారథ్యం వహిస్తారు. భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ (లేదా ఆయన ప్రతినిధి), సంబంధిత రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఇందులో సభ్యులుగా ఉంటారు. తాజా జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రాలకు లోక్‌సభ స్థానాల కేటాయింపు, అసెంబ్లీ స్థానాల సంఖ్య సర్దుబాటు చేయడం కమిషన్ ప్రాథమిక విధి. విభజన ప్రక్రియలో కమిషన్‌కు సహాయపడేందుకు ప్రతి రాష్ట్రం నుంచి పది మంది 'అసోసియేట్' సభ్యులను నియమిస్తారు. వీరిలో ఐదుగురు ఎంపీలు, ఐదుగురు ఎమ్మెల్యేలు ఉంటారు. అయితే, వీరికి నిర్ణయాలపై ఓటు వేసే/సంతకం చేసే అధికారం ఉండదు. కేవలం సలహాలు, సూచనలకే వీరు పరిమితం. నిర్ణయాల్లో బేధాభిప్రాయాలు వస్తే మెజారిటీ సభ్యుల మాటే చెల్లుబాటు అవుతుంది. కమిషన్ సభ్యులు.. నియోజకవర్గాల విభజనలో భౌగోళిక సామీప్యత, పరిపాలన సౌలభ్యం, ప్రజా రవాణాను పరిగణనలోకి తీసుకుంటారు. ప్రతిపాదనలను గెజిట్‌లో ప్రచురించాక, ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు స్వీకరిస్తారు. దీనికోసం బహిరంగ విచారణలు నిర్వహిస్తారు. కమిషన్ ఇచ్చే తుది ఉత్తర్వులకు చట్టబద్ధమైన రక్షణ ఉంటుంది. గెజిట్‌లో ప్రచురించిన తర్వాత వీటిని ఏ కోర్టులోనూ ప్రశ్నించడానికి వీలుండదు. అయితే, కొత్త ఉత్తర్వులు వచ్చినప్పటికీ.. ప్రస్తుతం ఉన్న సభలు రద్దయ్యే వరకు పాత నియోజకవర్గాలే కొనసాగుతాయి. మధ్యలో వచ్చే ఉప ఎన్నికలు కూడా పాత పద్ధతిలోనే జరుగుతాయి. ముద్రణ దోషాలు, జిల్లాల పేర్లు మారినప్పుడు అవసరమైన చిన్నపాటి సవరణలు చేసే అధికారం ఎన్నికల కమిషన్‌కు ఉంటుంది. నియోజకవర్గ సరిహద్దులను మాత్రం మార్చకూడదు. పునర్విభజన వ్యవహారాల్లో ప్రస్తుతం అమల్లో ఉన్న ఇతర చట్టాల కంటే, ఈ కొత్త చట్టానికే సర్వాధికారాలు ఉంటాయని కేంద్రం స్పష్టం చేసింది. కొత్త చట్టం అమల్లోకి వస్తే.. ఇప్పటివరకు అమలులో ఉన్న 'నియోజకవర్గాల పునర్విభజన చట్టం, 2002' రద్దవుతుంది. నియోజకవర్గాల సరిహద్దులను నిర్ణయించేటప్పుడు కమిషన్ కొన్ని కఠినమైన నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. నదులు, కొండలు వంటి సహజ సరిహద్దులు, జిల్లాల సరిహద్దులు, రవాణా సౌకర్యాలను దృష్టిలో ఉంచుకోవాలి. అలాగే.. అసెంబ్లీ–పార్లమెంటు అనుసంధానం కోసం బిల్లులో ఒక కీలక అంశాన్ని పొందుపరిచారు. అదేంటంటే.. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పూర్తిగా ఏదో ఒక పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోకి వచ్చేలా చూడాలి. ఒకే ఎమ్మెల్యే సీటు రెండు ఎంపీ సీట్లలోకి రాకూడదు. ఎస్సీ జనాభా ఎక్కువగా ఉన్న చోట రిజర్వేషన్లు కల్పించాలి. ఎస్టీల విషయంలో వారి జనాభా అత్యధికంగా ఉన్న ప్రాంతాలకే ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రం పేర్కొంది.

## మహిళా రిజర్వేషన్‌తో కొత్త యుగం

### ప్రధాని మోదీ



**ఢిల్లీ, ఏప్రిల్14:** భారత నారీ శక్తికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ బహిరంగ లేఖ రాశారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ల కలను సాకారం చేశామని ప్రకటించారు. శాసనసభలు, పార్లమెంటులో మహిళల భాగస్వామ్యం దేశ భవిష్యత్తును మారుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నారీ శక్తి వందన్ అధినియం బిల్లు చట్టం మాత్రమే కాదని, దేశ నిర్మాణంలో మహిళలకు లభించిన గౌరవమని వెల్లడించారు. మహిళల అభివృద్ధి నుంచి 'మహిళల నేతృత్వంలోని అభివృద్ధి' దిశగా భారత్ అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. దేశం 'వికసిత్ భారత్'గా మారడంలో మహిళల పాత్ర కీలకమని అన్నారు. ఈ చారిత్రక మార్పును స్వాగతిస్తున్న భారత నారీ శక్తికి ప్రధాని హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మహిళా బిల్లు చట్టం అమలు చేసేందుకు తమ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## డీలిమిటేషన్‌పై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

### సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్14 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగకుండా జాతీయ స్థాయిలో విస్తృత చర్చలు జరపాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాల ద్వారానే నిర్ణయం తీసుకోవాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. దేశ ప్రజాస్వామ్య భవిష్యత్తుపై ప్రభావం చూపే అంశం కావడంతో బాధ్యతాయుతంగా ఈ లేఖ రాసినట్లు తెలిపారు. ప్రస్తుతం మహిళా రిజర్వేషన్, పునర్విభజన, లోక్‌సభ సీట్ల పెంపు అనే మూడు వేర్వేరు అంశాలను ఒకదానితో ఒకటి ముడిపెట్టి ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని, అవి పూర్తిగా వేర్వేరు విషయాలని స్పష్టం చేశారు.మహిళల రిజర్వేషన్ బిల్లుకు భారత జాతీయ కాంగ్రెస్ పూర్తిగా మద్దతు ఇస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ సీట్లలోనే 33 శాతం మహిళల రిజర్వేషన్‌ను యథాతథంగా వెంటనే అమలు చేయాలని సూచించారు. ఆయా రాష్ట్రాల అసెంబ్లీల్లో కూడా అమలు చేయాలని కోరారు. మహిళల రాజకీయ సాధికారత కేవలం చట్టపరమైన మార్పుకాదని, అది ప్రజాస్వామ్యానికి ఒక నైతిక అవసరమని పేర్కొన్నారు.

## డీలిమిటేషన్ అంటే ఏమిటి?

న్యూఢిల్లీ: జనాభా మార్పులను పరిగణ నలోకి తీసుకుని పార్లమెంటరీ, రాష్ట్ర శాసనసభ నియోజక వర్గాల సరిహద్దులను పునర్ నిర్వచి ంచే ప్రక్రియనే డీలిమిటేషన్ అంటారు. ఇది జనాభాలో సంభవించే మార్పుల ఆధారంగా నియోజకవర్గాలను సర్దుబాటు చేసి, సమాన రాజకీయ ప్రాతినిధ్యాన్ని నిర్ధారిస్తుంది. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కోసం రిజర్వ్ చేయాల్సిన సీట్ల సంఖ్యను నిర్ణ యిస్తుంది.జనాభా పెరుగు దలను పార్లమెం టరీ బలంతో సమతుల్యం చేస్తూ, సమాన ప్రాతినిధ్యాన్ని కొనసాగించడానికి ఈ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ప్రతి జన గణన తర్వాత తాజా గణాంకాలకు అనుగుణంగా పార్లమెంటరీ సీట్లు, నియోజకవర్గాల సరిహ ద్దులను పునః సమీక్షించడానికి పునర్విభజన తప్పనిసరిగా చేయాలి. రాజ్యాంగంలోని అధికరణ 82, 170 ప్రకారం ప్రతి జనాభా లెక్కల అనం తరం సీట్ల సంఖ్య, సరిహద్దు లను సవరిస్తూ ఉండాలి.మన దేశంలో ఆఖరిసారిగా డీలిమిటేషన్‌ను 2001 జనాభా లెక్కల ఆధా రంగా 2002లో నిర్వహించారు. అయితే ఫ్రీజింగ్ కారణంగా సీట్ల సంఖ్యను మాత్రం పెంచలేదు. అంతకుముందు 1952, 1963, 1973 (1975లో అమలు చేశారు)లలో డీలిమిటేషన్ చేపట్టారు. వాస్త వానికి 2021 డీలిమిటేషన్ ప్రక్రియను చేపట్టాల్సి ఉండగా, కొవిడ్ కారణంగా జనగణన చేపట్టకపోవ డంతో అది వాయిదా పడుతూ వచ్చింది. జనాభా నియంత్రణను ప్రోత్సహించడానికి, అధిక వృద్ధి రేటు ఉన్న రాష్ట్రాలు ప్రయోజ నం పొందకుండా నిరోధించడానికి 1971 జనాభా లెక్కల నుంచి లోక్‌సభ సీట్లను స్తంభింపచేశారు. 42వ రాజ్యాంగ సవరణ (1976) డీలిమి టేషన్‌ను 25 ఏండ్ల పాటు వాయిదా వేయగా, 84వ రాజ్యాంగ సవరణ ద్వారా దానిని 2021 వరకు పొడిగించారు. నేటి లోక్‌సభ (543), రాజ్యసభ (250) సీట్లు 1971 జనాభా లెక్కల ఆధారంగా ఉన్నాయి.

# చెన్నై చమక్..

### కోల్‌కతాపై ఘన విజయం
### ఘోరంగా విఫలమైన బ్యాటర్లు
### రాణించిన నూర్, శాంసన్



**చెన్నై:** ఐపీఎల్‌లో మాజీ చాంపియన్ చెన్నై సూపర్‌కింగ్స్(సీఎస్‌కే) వరస విజయాల జోరు కొనసాగుతున్నది. లీగ్‌లో తొలుత తడబడ్డ చెన్నై ఆ తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్‌పై విజయంతో గాడిలో పడింది. మంగళవారం సొంతగడ్డపై జరిగిన పోరులో చెన్నై 32 పరుగుల తేడాతో కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై ఘన విజయం సాధించింది. దిగ్గజ మహేంద్రసింగ్ ధోనీ గైర్హాజరీలో బరిలోకి దిగిన చెన్నై సమష్టి ప్రదర్శనతో ఆకట్టుకుంది. తొలుత సంజూ శాంసన్ (32 బంతుల్లో 48, 4ఫోర్లు, 3సిక్స్‌లు), డెవాల్డ్ బ్రెవిస్ (29 బంతుల్లో 41, 4ఫోర్లు, 2సిక్స్‌లు) రాణించడంతో చెన్నై 20 ఓవర్లలో 192/5 స్కోరు చేసింది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (7) మరోమారు ఘోరంగా నిరాశపర్చగా, గత మ్యాచ్ సెంచరీ హీరో శాంసన్..చెన్నైకి పెద్దదిక్కుగా మారాడు. ఆయూశ్ మాత్రె (17 బంతుల్లో 38, 6ఫోర్లు, 2సిక్స్‌లు)తో కలిసి ఇన్నింగ్స్‌ను నిర్మించాడు. సీఎస్‌కే బ్యాటర్లకు మూకుతాడు వేస్తూ కోల్‌కతా స్పిన్నర్లు సునీల్ నరైన్ (1/21), అనుకూల్ రాయ్ (1/21), వరుణ్ చక్రవర్తి (3–0–26–0) పొదుపు పాటించారు. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన కోల్‌కతా 20 ఓవర్లలో 160/7 స్కోరు చేసింది. రమణ్‌దీప్‌సింగ్(35), రోవ్‌మన్ పావెల్(31 నాటౌట్) టాప్‌స్కోరర్‌గా నిలువగా, మిగతావారు బ్యాట్లు ఝులిపించడంలో విఫలమై స్వల్ప స్కోర్లకు పరిమితమయ్యారు. నూర్ అహ్మద్ (3/21), కంబోజ్ (2/26) ధాటికి కోల్‌కతా ఘోరంగా కుదేలైంది. దీంతో ఈ సీజన్‌లో ఐదు మ్యాచ్‌లాడిన కోల్‌కతా నాలుగింటిలో ఓడి కనీసం బోణీ కొట్టలేకపోగా, చెన్నై వరుసగా రెండో విజయంతో ఆకట్టుకుంది. తొలుత టాస్ గెలిచిన కోల్‌కతా..చెన్నైని బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. లీగ్‌లో విజయమెరుగని కోల్‌కతా అటు బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లో విఫలమవుతూనే ఉన్నది. ఇప్పటికీ సరైన కాంబినేషన్ లేక చేజేతులా మ్యాచ్‌లను వదులుకుంటున్నది. చెన్నైతో మ్యాచ్‌లోనూ అదే సీన్ పునరావృతం అయ్యింది. కెప్టెన్ రుతురాజ్‌ను తక్కువ స్కోరుకే పరిమితం చేశామనుకున్న కోల్‌కతాకు శాంసన్, మాత్రె రూపంలో ప్రతిఘటన ఎదురైంది. లీగ్‌లో సెంచరీతో ఫామ్ అందుకున్న శాంసన్..మాత్రె జతగా కీలక ఇన్నింగ్స్‌కు తెరతీశాడు. వైభవ్ ఇన్నింగ్స్ తొలి ఓవర్ మూడు బంతులను శాంసన్ వరుసగా బౌండరీలు కొట్టి తన ఫామ్‌ను చాటుకున్నాడు. మరో ఎండ్‌లో మాత్రె..శాంసన్‌ను అనుసరించాడు. గ్రీన్ నాలుగో ఓవర్‌లో మాత్రె రెండు సిక్స్‌లు, రెండు ఫోర్లతో 21 పరుగులు పిండుకున్నాడు. అదే జోరు కొనసాగిస్తూ ఆరోరా ఆరో ఓవర్‌లో హ్యాట్రిక్ ఫోర్లతో చెలరేగిన మాత్రె..రమణ్‌దీప్‌సింగ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దీంతో రెండో వికెట్‌కు 47 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఇన్నింగ్స్ కుదురుకుంటున్న తరుణంలో శాంసన్ కూడా ఔట్ కావడంతో ఒత్తిడిలోకి వెళ్లిన చెన్నైని బ్రెవిస్ ఆదుకున్నాడు. సర్ఫరాజ్ ఖాన్(23)తో కలిసి బ్రెవిస్ బౌండరీలతో చెలరేగాడు. మిడిల్ ఓవర్లలో కోల్‌కతా స్పిన్నర్లు కట్టుదిట్టం చేయడంతో పరుగుల రాక ఒకింత మందగించింది. లేకపోతే చెన్నై భారీ స్కోరు అందుకునేది. బౌలింగ్‌లో ఒకింత ఆకట్టుకున్న కోల్‌కతా బ్యాటింగ్‌లో ఘోరంగా విఫలమైంది. ఓపెనర్ ఫిన్ అలెన్(1) సింగిల్ డిజిట్ స్కోరుకు పరిమితం కాగా, సునీల్ నరైన్(24), కెప్టెన్ రహానే(28), రఘువంశీ(27) క్రీజులో నిలదొక్కుకోలేకపోయారు. రింకూసింగ్(6), గ్రీన్(0) మరోమారు ఘోరంగా విఫలమయ్యారు. ఆఖర్లో రమణ్‌దీప్‌సింగ్(23 బంతుల్లో 35, 4ఫోర్లు, సిక్స్), పావెల్(22 బంతుల్లో 31 నాటౌట్, ఫోర్, రెండు సిక్స్‌లు) చెలరేగినా సాధించాల్సిన లక్ష్యం పెద్దగా ఉండటంతో గెలుపు సాధ్యం కాలేదు.